Aide à l'Enfance de l'Inde et du Népal



# నవధాన్య
## వ్యవసాయం విధానం

### పంటల ఎంపికలో గమనించవలసిన ముఖ్య విషయాలు


- భూమిలో విస్తరించే పంటల వేరు వ్యవస్థ
- పంటలు భూమి మీద ఎదిగే ఎత్తు
- పంటలు భూమి మీద కొమ్మ రెమ్మలతో ఆశ్రయించే విస్తీర్ణం
- విత్తినప్పటి నుండి పంటలు కోతకొచ్చే కాల పరిమితులు



నవధాన్యకి కావలసిన విత్తనాలు

చిరుధాన్యాలు, పప్పు జాతి, కూరగాయలు మొదలగునవి ఒకే సారి వాటి వాటి స్థానాల్లో కలిపి విత్తుకునే వివిధ పంటల సమ్మేళన పద్దతి. ఇది అకాల వర్షాలను ఒడిసి పట్టుకుని పంటలకు ఉపయోగపడేల చేస్తుంది ఇది మనుషులకు ఆహారం, మరియు పశువులకు మేత సమకూరుస్తుంది ఈ పంట విధానాన్ని మూడు భాగాలుగా విభాగించవచ్చు.

1. ప్రధాన పంట
2. అక్కిడి పంటలు మరియు కొసరు పంటలు
3. మేర పంటలు లేదా సరిహద్దు పంటలు



1. ప్రధాన పంట: సుమారు 60 నుండి 100 రోజుల కాలపరిమితి కలిగి, అతి తక్కువ వేరు వ్యవస్థతో ఉండి, భూమి పైభాగంలో ఎక్కువ విస్తరించకుండా, నిటారుగా పండే పంటలై ఉండాలి. ఇందులో ప్రధానమైనవి చిన్న మరియు పెద్ద చిరు ధాన్యపు పంటలు, వేరుశనగ, పెసర, మినుములు.

| | |
|---|---|
| చిన్న చిరుధాన్యపు పంటలు | కొర్ర, సామ, అరిక, ఊదలు |
| పెద్ద చిరుధాన్యపు పంటలు | సజ్జ, జొన్న, సీతమ్మ జొన్న, మొక్క జొన్న |


2. అక్కిడి పంటలు: ప్రధాన పంట మధ్యలో ఒక క్రమపద్ధతి ప్రకారం సాళ్ళలో లో విత్తుకోవడం.

| | |
|---|---|
| మొదటి అక్కిడి | వేరుశనగలో ప్రతి 14వ వరసకు బదులుగా సజ్జ విత్తాలి. దీనితో పాటు జొన్న, అలసందలు కలిపి విత్తాలి |
| రెండవ అక్కిడి | మొదటి అక్కిడి మధ్య ఉన్న 13 వేరుశనగ వరుసలలో 7వ సాలుకు బదులు రెండవ అక్కిడిగా కంది విత్తుకోవాలి |
| మిత పంటలు, కొసరు పంటలు | ఎత్తు తక్కువగా ఉండి ప్రధాన, అక్కిడి చాళ్ళలో ఒదిగి ఉండే కూరగాయలను విత్తుకోవాలి రెండవ అక్కిడిలో గోంగూర, బెండ, మొట్టిక్కాయలు వంటి వాటిని కొసరు పంటలుగా విత్తుకోవాలి |

3. మేర పంటలు: పక్క పొలాల్లో ఉండే పురుగులు తెగుళ్లు, చీడలు నుండి ప్రధాన పంటను కాపాడడానికి పొలం చుట్టూ చెరుకు జాతి పెద్ద చిరుధాన్యాలు అనగా సజ్జతోపాటు పది శాతం జొన్న విత్తనాన్ని కలుపుకొని నాలుగు సాళ్ళకు తగ్గకుండా విత్తుకోవాలి.



నవధాన్య పద్ధతి నమూన



నవధాన్య వ్యవసాయనికి కావలసిన పరికరాలు

## నవధాన్య పద్ధతి పాటించడం వలన ఉపయోగాలు

- మనుషులకు పోషక ఆహారంతో పాటు పశువుకి మంచి మేత దొరుకుతుంది
- ఏ కారణంగా అయినా ఒక రకం పంట పోయినాకూడా ఇతర రకాల పంటల ద్వారా కనీస ఆదాయ వస్తుంది
- భూసారాన్ని కాపాడుతుంది
- నేలని కప్పిఉంచి వాన నీరు లోపలికి ఇంకేలా చేస్తుంది
- వివిధ రకాల పంటల కారణంగా చీడపీడలు సమస్య ఉండదు
- కలుపు మొక్కలను రానివ్వదు
- సూర్యరశ్మిని పూర్తిగా ఉపయోగించుకుంటుంది
- మన విత్తనం మనం ఉంచుకోవచ్చు